వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 345 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూన్ 2025 | వెల : రూ 10/-


## మున్సిపల్ ఎన్నికలు
# ఎందుకు ఆలస్యం.?

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- విచారణను జులై 11కి వాయిదా
- ఆరా తీసిన హైకోర్టు
- ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు

హైదరాబాద్
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వ అడ్వొకేట్‌ను హైకోర్టు కోరింది. మున్సిపల్ సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసినప్పటికీ ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియజేయాలని ఆదేశించింది. గత మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్‌లు చర్యలు తీసుకోవడం లేదంటూ అదే మున్సిపాల్టీలోని నటరాజ్‌నగర్‌కు చెందిన వ్యవసాయదారుడు సముందర్ పెల్లి రాజేందర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.విజరుసేన్‌రెడ్డి శుక్రవారం విచారించారు. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని చెప్పేందుకు -మిగతా 3 లో





## ప్రాజెక్టులపై సర్కారు మొద్దునిద్ర..

- రిజర్వాయర్ల నిర్వహణలోఘోర వైఫల్యం
- జూరాల, మంజీరా మరమ్మతులో నిర్లక్ష్యం
- మేడిగడ్డపై కాంగ్రెస్, బీజేపీ దుష్ప్రచారం
- మంజీరాపై మౌనం దిగజారుడుతనమే
- ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనం: కేటీఆర్


హైదరాబాద్–
కాంగ్రెస్ సర్కారు చేతగానితనంతో నిన్న జూరాల, నేడు మంజీర ప్రమాదంలో చిక్కుకున్నా ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని శుక్రవారం ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. మంజీరాకు మరమ్మతులు చేయాలని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్‌వో) మార్చి 22న ఇచ్చిన నివేదికను నిర్లక్ష్యంగా పక్కనబెట్టడం -మిగతా 3 లో

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

- క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం

హైదరాబాద్
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, -మిగతా 3 లో





## భారత్‌తో బిగ్ డీల్..

- వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ హింట్

వాషింగ్టన్
భారత్‌తో త్వరలోనే భారీ ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇప్పటికే చైనాతో ఒక వాణజ్య ఒప్పందం కుదిరిందని చెప్పారు. వైట్‌హౌస్‌లో బిగ్ బ్యూటిఫుల్ బిల్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమతో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని చూస్తున్నారన్నారు. చైనాతో నిన్ననే వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశామని తెలిపారు. కొన్ని గొప్ప దేశాలతో ఒప్పందాలు కుదరనున్నాయని చెప్పారు. ఇందులో భాగంగా -మిగతా 3 లో



## విద్యుత్‌సంస్థల్ని అభివృద్ధి చేయండి

- డైరెక్టర్లకు పూర్తి స్వేచ్ఛ ఇస్తాం
- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

హైదరాబాద్
రాష్ట్రంలో విద్యుత్ సంస్థల్ని అభివృద్ధి పథంలో నడపాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దీనికోసం విద్యుత్ సంస్థల్లో నూతనంగా నియమితులైన డైరెక్టర్లు అందరికీ పూర్తి స్వేచ్ఛ ఇస్తామన్నారు. శుక్రవారం -మిగతా 3 లో


## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను
# నెరవేరుస్తున్నాం

అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

- నర్మెటలో తొలి రిఫైనరీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ
- సీఎం చేతుల మీదుగా త్వరలో ప్రారంభం
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- 50 పడకల మాతా శిశు, 150 పడకల వైద్యశాల ప్రారంభం



హుస్నాబాద్ రూరల్/
రాష్ట్రంలోనే మొదటి రిఫైనరీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మిస్తున్నామని, దాన్ని త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అండగా ఉంటామని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహతో -మిగతా 3 లో



## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

- ఇంధనం నిలిపవేసేందకు సర్కార్ సన్నాహాలు

న్యూఢిల్లీ,
జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని -మిగతా 3 లో

## దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన పీవీ

మాజీ ప్రధానిని స్మరించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్
మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి సంద ర్భంగా ఆయనను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్క రణలు -మిగతా 3 లో

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా పర్యటన

- ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు



హైదరాబాద్,
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని -మిగతా 3 లో

# విష ప్రయోగం.. ఐదు పులులు మృతి



**బెంగళూరు– ప్రజా స్వేచ్ఛ**
కర్ణాటక–కేరళ సరిహద్దుల్లో ఐదు పులులు మరణించాయి. మలై మహదేశ్వర వైల్డ్ లైఫ్ డివిజన్ లో తల్లి పులి, నాలుగు కూనలు మరణించాయి. వాటికి సమీపంలో ఓ ఆవు కళేబరాన్ని అధికారులు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు విషం పెట్టడం వల్లే ఈ పులులు మృతి చెందినట్లు తెలుస్తోంది . టైగర్ రిజర్వ్ లోపల పశువులను మేపుతున్న స్థానిక ప్రజల పనే అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.చనిపోయిన పులి కొన్ని రోజుల క్రితం ఒక ఆవును చంపినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆ పగతోనే సమీప గ్రామస్థులు ఆవు కళేబరంలో విషం కలిపి పులికి ఎర వేసి ఉంటారని భావిస్తున్నారు. ఆ కళేబరం తిన్న పులులు చనిపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. శవపరీక్షలో కూడా విష ప్రయోగం వల్లే చనిపోయినట్లుగా తేలిందని చెప్పారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. మూడు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కాగా, ప్రస్తుతం కర్ణాటకలో 563 పులులు ఉన్నాయి. మధ్యప్రదేశ్ తర్వాత దేశంలో రెండో స్థానంలో పులుల సంఖ్య కర్ణాటకలోనే ఉంది. ప్రభుత్వ స్థాయిలో పులుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పశు సంపదను కాపాడుకోవడానికి మృగాలపై విషప్రయోగానికి వెళ్తున్నట్లు అటవీ శాఖ గుర్తించింది.

# ఖమేనీని అంతం చేయాలనుకున్నాం..

### ఆయన కోసం తీవ్రంగా గాలించాం : ఇజ్రాయెల్



**టెహ్రాన్– ప్రజా స్వేచ్ఛ**
ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది.అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.

## బీహార్ గ్రామంలో ఒక రాత్రైనా గడపగలరా?..

### –రాహుల్‌కు ప్రశాంత్ కిషోర్ సవాల్



**పాట్నా– ప్రజా స్వేచ్ఛ**
బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకున్నారు. బీహార్ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను ప్రశ్నించారు. బీహార్ గ్రామంలో ఒక రాత్రైనా గడపగలరా? అని రాహుల్‌కు సవాల్ విసిరారు. రాజకీయ వ్యూహకర్త నుంచి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్, బీహార్ ప్రజలకు చేరువయ్యేందుకు పాదయాత్ర చేపట్టారు. ఈ నేపథ్యంలో ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.కాగా, బీహార్ పట్ల రాహుల్ గాంధీకి ఉన్న నిబద్ధతను ప్రశాంత్ కిషోర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆయన బీహార్‌కు వస్తూ పోతూ ఉంటారని, కానీ ఎప్పుడూ యాత్ర చేపట్టలేదని విమర్శించారు. 'బీహార్‌లోని ఒక గ్రామంలో ఎప్పుడైనా రాహుల్ గాంధీ ఒక రాత్రి గడిపినట్లయితే మాకు తెలియజేయండి. ఒక గ్రామంలో కేవలం ఒక రాత్రి గడపగలిగితే, ఆయన నిబద్ధతను మేం అంగీకరిస్తాం' అని అన్నారు. 'మీరు ఢిల్లీలో కూర్చొని బీహారీలను చూసి నవ్వుతారు. ఆ తర్వాత ఇక్కడకు వచ్చి మాకు ఉపన్యాసాలు ఇస్తారు' అని మండిపడ్డారు

# కోల్‌కతాలో మరో దారుణ ఘటన..

### న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం



**కోల్‌కతా– ప్రజా స్వేచ్ఛ**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతా లో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. కస్బా పరిసరాల్లో ఓ న్యాయ విద్యార్థిని పై సామూహిక అత్యాచారం జరిగింది. బుధవారం రాత్రి 7:30 నుంచి 8:50 గంటల మధ్య కాలేజ్ క్యాంపస్ లో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటి వరకూ ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన వారిలో ఇద్దరు విద్యార్థులు కాగా, మరో వ్యక్తి కళాశాల సిబ్బందిగా పేర్కొన్నారు. ఈ ఘటనపై కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హకీమ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఇది చాలా తీవ్రమైన సంఘటన అని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఇంకా పూర్తి సమాచారం తనకు అందలేదని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఈ ఘటనపై బీజేపీ తీవ్ర స్థాయిలో స్పందించింది. ఈ మేరకు రాష్ట్రంలోని మమతా బెనర్జీ నేతృతంలోని తృణమూల్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినులకు భద్రత కరవైందని ధ్వజమెత్తింది.కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐ విచారించింది. ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చి కోర్టుకు సమర్పించింది. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. సంజయ్ రాయ్‌ని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు దోషికి జీవితఖైదు విధించింది. ఈ ఘటన మరవకముందే ఇప్పుడు మరో విద్యార్థినిపై అత్యాచారం ఘటన వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది.

## బీజేపీని ఓడించిన కానిస్టేబుల్..



**గుజరాత్– ప్రజా స్వేచ్ఛ**
గోపాల్ భాయ్ ఇటాలియా గుజరాత్ లోని సాధారణ మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించారు. కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ ఉన్నతాధికారుల అవినీతిని ప్రశ్నించి ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత రెవెన్యూ శాఖలో చేరారు అక్కడ అదే పరిస్థితి. అవినీతికి వ్యతిరేకంగా అప్పటి గుజరాత్ హోంమంత్రిపై చెప్పులు విసిరీ సంచలనం సృష్టించారు. తదనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీలో చేరి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం న్యాయవాదిగా కొనసాగుతూ అందరికీ చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఓటమి చవిచూశారు. అయితే తాజాగా ఆప్ నుండి గెలిచిన ఎమ్మెల్యే నీ బీజేపీలో చేర్చుకోగా ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది. బీజేపీ ఈ సీటు ఎలాగైనా గెలవాలని గుజరాత్ ముఖ్యమంత్రి దగ్గర నుండి సర్పంచ్ దాకా ప్రభుత్వం మొత్తం ఏకం అయినా ప్రజలు మాత్రం గోపాల్ ఇటాలియాను 17 వేల పైచీలుకు ఓట్ల మెజారిటీతో ఆశీర్వదించారు. ప్రజలకు సేవ చేయాలనే దృడ నిశ్చయంతో నాటి పోలీస్ కానిస్టేబుల్ నుండి నేడు ఎమ్మెల్యేగా ఎదిగిన గోపాల్ భాయ్ సంకల్పాన్ని అభినందించాల్సిందే.

## బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం..



**డాక– ప్రజా స్వేచ్ఛ**
గత మూడు సార్వత్రిక ఎన్నికల అవకతవకలపై దర్యాప్తు చేసేందుకు కమిటీని నియమించినట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. వరుసగా 2014, 2018, 2024 సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అవకతవకలు, ప్రభుత్వ ప్రమేయం ఆరోపణలను దర్యాప్తు చేసేందుకు, భవిష్యత్తులో నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన సిఫార్సులు చేయడానికి కమిటీని నియమించినట్లు గురువారం విడుదలైన క్యాబినెట్ డివిజన్ నోటిఫికేషన్‌ను ఉటంకిస్తూ అధికారిక మీడియా పేర్కొంది. హైకోర్టు మాజీ జస్టిస్ షమిమ్ హస్నిన్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ సెప్టెంబర్ 30 నాటికి నివేదికను సమర్పించనుందని తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది. సంబంధిత ఎన్నికల కమిషన్ల పాల్పడిన ఆర్థిక అవకతవకలను కూడా దర్యాప్తు చేయనుంది. ఏ కార్యాలయానికి చెందిన అధికారులకైనా నోటీసులు జారీ చేయవచ్చని, అవసరమైతే దర్యాప్తు కోసం అదనపు సభ్యులను భాగస్వామ్యం చేయవచ్చని నోటిఫికేషన్ పేర్కొంది. అప్పటి పాలక అవామీ లీగ్ పార్టీ అధికారం దక్కించుకునేందుకు పౌరుల ఓటు హక్కులను క్రమపద్ధతిలో హరించడంతో పాటు మూడు సార్వత్రిక ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారని ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల సమయంలో చట్టపాలన, ప్రజాస్వామ్యం, ప్రాథమిక మానవ హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని, దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతమైన విమర్శలు ఎదుర్కొన్నట్లు నోటిఫికేషన్ పేర్కొంది.

# అమెరికాతో అణు చర్చల్లేవ్..

### –అణు కార్యక్రమం పునరుద్ధరణపై నిపుణుల అధ్యయనం
### – ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్




**టెహరాన్– ప్రజా స్వేచ్ఛ**
అమెరికాతో ఎలాంటి అణుచర్చలు జరిపే ఉద్దేశం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఇటీవల తమపై అగ్రరాజ్యం చేసిన దాడులతో గణనీయ మైన నష్టం జరిగిందని పేర్కొన్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్, అణు కార్యక్రమం పునరుద్ధరణపై నిపుణులు అధ్యయనం చేస్తున్నట్టు పేర్కొన్నారు.

**ట్రంప్ ప్రకటనకు విరుద్ధంగా..**
ఇరాన్‌తో అణు చర్చలపై వైట్ హౌజ్ ప్రెస్ సెక్రెటరీ కరోలినా లీవిట్ స్పందించారు. ఇరాన్‌తో ఎలాంటి చర్చలు నిర్వహించడం లేదని ఆమె వెల్లడించారు. అయితే, ఒప్పందానికి సంబంధించిన చర్చలు పున:ప్రారంభించేందుకు మధ్యవర్తిత్వం వహిస్తున్న అమెరికా ఖతార్‌తో మాట్లాడనుందని లీవిట్ తెలిపారు. వచ్చేవారం టెహరాన్‌తో అణు చర్చలు జరుపుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సమా వేశంలో తెలిపారు. అణ్వాయుధాలు తయారుచేయాలన్న ఆశయాన్ని వదిలేసేలా ఇరాన్‌తో చమురుపై అమెరికా ఆంక్షలు సడలించే అవకాశాలున్నట్టు ట్రంప్ సంకేతాలిచ్చారు. ప్రస్తుతం ఇరాన్ పునర్ నిర్మాణానికి నగదు కావాలని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే ఆ దేశం కోలుకోవడానికి మద్దతు ఇవ్వడం కోసం కొన్ని ఆంక్షలను సడలించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు ట్రంప్ పేర్కొన్నారు. అయితే అమెరికాతో అణు చర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇరాన్ తేల్చి చెప్పేసింది.

# వైభవంగా పూరీ జగన్నాథుని రథయాత్ర

### –పాల్గొన్న వేలాది మంది భక్తులు
### –జై జగన్నాథ్ నామస్మరణతో మార్మోగిన పూరీ నగర వీధులు



**పూరీ– ప్రజా స్వేచ్ఛ**
ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. జై జగన్నాథుడి నినాదాలతో పూరీ నగర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ 12వ శతాబ్దపు మందిరం దగ్గర నుంచి 2.6 కి.మీ దూరంలో ఉన్న శ్రీ గుడించా ఆలయం వైపు వెళ్లే రోడ్డుపై జగన్నాథుడు, అతడి తోబుట్టువుల రథాలను లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. ఈ క్రమంలో 500 మంది భక్తులు గాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ఒడిశా గవర్నర్ హరిబాబు కంభంపాటి, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ విచ్చేసి జగన్నాథునితో పాటు దేవీ సుభద్ర, బలభద్రుని రథం లాగారు.

**అహ్మదాబాద్ రథయాత్రలో అపశ్రుతి**
గుజరాత్‌లోని అహ్మదాబద్‌లో జరిగిన జగన్నాథుని రథయాత్రలో అపశ్రుతి చేటుచేసుకుంది. ఉత్సవంలో పాల్గొన్న ఏనుగులు అదుపు తప్పడంతో భక్తులు భయభ్రాంతులయ్యారు. అయితే అదుపుతప్పిన ఏనుగులను అటవీ శాఖ అధికారులు, డాక్టర్ల సహాయంతో కొద్ది సేపటికే దారిలోకి తెచ్చారు. తర్వాత పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు.

## ప్రాజెక్టులపై సర్కారు మొద్దునిద్ర..

(మొదటి తరువాయి)

క్షమించరాని నేరమని మండిపడ్డారు. జూరాల జలాశయం ప్రమాదంలో పడి 24 గంటలు గడవకముందే హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీరు అందించే మంజీరా బరాజ్‌ను కూడా ప్రమాదంలో పడేయడం కాంగ్రెస్ నేరపూరిత నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నదని దుమ్మెత్తిపోశారు.మేడిగడ్డ బరాజ్ వద్ద చరిత్రలో ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయి. ఇప్పుడు ఇదే తరహాలో వరద ఉధృతి పెరగడంతో మంజీరా దిగువ భాగంలోని పిల్లర్లకు పగుళ్లు వచ్చాయి. అప్రాన్ కొట్టుకుపోయింది. స్పిల్ వేలోని భాగాలు దెబ్బతిన్నాయి’ అని పేర్కొన్నారు. దీనిపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా ముఖ్యమంత్రి మాత్రం కండ్లు తెరవడంలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురయ్యే ప్రమాదమున్నదని, డ్యామ్ ప్రమాదంలో చిక్కుకునే పరిస్థితులు ఉంటాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో మేడిగడ్డ వద్ద అంచనాకు మించి వరద రావడంతో పిల్లర్లలో పగుళ్లు వచ్చాయని చెప్పారు. ఇప్పుడు అదే తరహాలో మంజీరా ప్రాజెక్టుకు కూడా వరద పోటెత్తడంతో పిల్లర్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. మేడిగడ్డ ఘటనను అసెంబ్లీ ఎన్నికల వేళ బూతద్ధంలో చూపి బీజేపీ, కాంగ్రెస్ కూడబలుక్కొని బీఆర్ఎస్‌పై బురదజల్లాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డ బరాజ్‌లోని పియర్స్‌కు పగుళ్లు వస్తే నానా రాద్ధాంతం చేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంజీరా బరాజ్‌కు పగుళ్లు వస్తే కనీసం స్పందించకపోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.


## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

(మొదటి తరువాయి)

ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## భారత్‌తో బిగ్ డీల్..

(మొదటి తరువాయి)



(మొదటి తరువాయి)

త్వరలో భారత్‌తో ఒక భారీ ఒప్పందం జరగొచ్చని వెల్లడించారు. భారత్‌లో తాము మార్కెట్లు తెరవబోతున్నామని పేర్కొన్నారు. కాగా, తాము అన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాలనుకోవడం లేదన్నారు. వాటితో ఎలాంటి వాణిజ్యం ఉండదని స్పష్టం చేశారు. కొన్ని దేశాలకు కేవలం ఒక లేఖ పంపి.. 25, 35 లేదా 45 శాతం పన్నులు చెల్లించాలని చెబుతామన్నారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాలను వేగంగా రవాణా చేయడానికి ఒప్పందం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు.గత ఏప్రిల్‌లో భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. రెండు దేశాలు పరస్పరం లాభదాయకమైన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా చర్చలు జరిగాయన్నారు. అంతకుముందు పీయుష్ గోయల్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం మే 16 నుంచి నాలుగు రోజులపాటు అమెరికాలో పర్యటించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపారు.

## విద్యుత్‌సంస్థల్ని అభివృద్ధి చేయండి

(మొదటి తరువాయి)



ప్రజాభవన్‌లో విద్యుత్ సంస్థల నూతన డైరెక్టర్లు, అధికారులతో ఆయన భేటీ అయ్యారు. ప్రస్తుతం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సహా అన్ని రకాల సబ్సిడీల కోసం దాదాపు రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తున్నామనీ, భవిష్యత్‌లో ఈ ఖర్చు రూ.17వేల కోట్లకు చేరే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. విద్యుత్ ఒప్పందాల అమలుపై రోజువారీ సమీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ అవసరాలు, ప్రణాళికలు, పునరుత్పాదక ఇంధనం ప్రాధాన్యత తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎమ్‌డీ హరీశ్, రెడ్కో వీసీఎమ్‌డీ అనీల తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ఎందుకు ఆలస్యం.?

(మొదటి తరువాయి)

సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను జులై 11కి వాయిదా వేశారు. ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు : హైకోర్టు తీర్పు హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కి గతంలో 3.7 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. భూమిని కేటాయిస్తూ 2021లో వెలువడిన జీవోను రద్దు చేసింది. ఐఏఎంసీ నిర్వహణకు రూ.3 కోట్ల నిధులను కేటాయింపునకు వెలువడిన మూడు జీవోలను ఆమోదించింది ఐఏఎంసీకి 3.70 ఎకరాల భూమి, నిర్వహణ నిమిత్తం ఆర్థిక సాయంగా రూ. మూడు కోట్ల చెల్లింపులకు విడుదల చేసిన మూడు జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యంకట శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని సర్వే 83/1లో 3.70 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో 126ను జారీ చేసింది. ఐఏఎంసీ నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఏటా రూ.3 కోట్ల నిధుల విడుదలకు సంబంధించిన జీవోలు 76, 6, 365ను కూడా జారీ చేసింది. వీటిని కొట్టేయాలంటూ అడ్వొకేట్లు వెంకట్రామిరెడ్డి, కోటి రఘునాథరావు వ్యక్తిగత హోదాలో పిల్స్ వేశారు. దీనిపై హైకోర్టు ఇచ్చిన తీర్పులో.. ల్యాండ్ రెవెన్యూ రూల్స్ 1975 నిబంధనను ప్రభుత్వం ఉల్లంఘించి భూకేటాయింపు చేసింది, ఐఏఎంసీ కంపెనీల చట్టం కింద నమోదు కాలేదు. దీని ప్రకారం కూడా భూకేటాయింపు చెల్లదు. ప్రభుత్వ భూమిని ప్రయివేట్ సంస్థకు ఉచితంగా బదిలీ చేయడానికి వీల్లేదు. నిధుల కేటాయింపు సబబే. అయితే, ఆ నిధుల కేటాయింపులను ఐదేండ్ల తర్వాత కూడా కొనసాగించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. నిధుల కేటాయింపు చేస్తున్నప్పటికీ ఐఏఎంసీ పనితీరు సంతృప్తికరంగా లేదు. గత 4 సంవత్సరాలు ఐఏఎంసీ పని తీరు ఆశాజనకంగా లేదు. ఇందుకు కేసుల పరిష్కార లెక్కలే నిదర్శనం. గత జనవరి నాటికి 15 ఆర్బిట్రేషన్ కేసులను నిర్వహిస్తే అందులో 11, మీడియేషన్ కేసులు 57కిగాను 17 చొప్పున కొలిక్కి వచ్చాయి. దీనికితోడు ఐఏఎంసీ ట్రస్ట్ బోర్డు తమ ఆస్తులను విక్రయించేందుకు వీలుగా నిబంధన 6(డి) చేర్చడం తీవ్రమైన విషయం. ఇలాంటి నిబంధన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఖరీదైన ప్రాంతంలో 3.7 ఎకరాలను ఉచితంగా ఇవ్వడం చెల్లదు. ప్రభుత్వం నుంచి ప్రయివేటు సంస్థ అయిన ఐఏఎంసీ శాశ్వత ప్రాతిపదికపై ఆర్థిక సాయం పొందకూడదు. ఐదేండ్ల తర్వాత ఆర్థిక సాయం కొనసాగించాలో లేదో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఆలోచన చేయాలి.. అని కోర్టు చెప్పింది. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది ఎస్.సత్యంరెడ్డి వాదిస్తూ, కోట్ల రూపాయల విలువైన 3.70 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఐఏఎంసీకి కేటాయించడం దారుణం. దీనివల్ల రాష్ట్రానికి తీరని నష్టం. ప్రయివేటు ట్రస్ట్‌కు నిబంధనలకు విరుద్ధంగా నిధులను కేటాయించడమేగాకుండా నిర్వహణకు నిధులు కేటాయించడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని న్యాయవాదులు వాదించారు. ఐఏఎంసీ తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదిస్తూ, ప్రజాప్రయోజనాల కోసమే ప్రభుత్వం భూమి/నిధులు ఇచ్చిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకుంటే.. కోర్టులపై కేసుల భారం తగ్గుతుందని, ఇందులో ప్రజాహితం ఉన్నందునే ప్రభుత్వం భూమి/నిధులు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుందన్నారు. కోర్టులపై కేసుల పెండెన్సీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పరిష్కార వివాదానికి ప్రాధాన్యం ఇవ్వాలనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఐఏఎంసీ ట్రస్ట్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయశాఖ మంత్రితోపాటు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తులు ట్రస్టీలుగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధుల్లోఒక్క రూపాయి దుర్వినియోగం కాలేదన్నారు. ఈ విధంగా గత జనవరి 28న జరిగిన తుది వాదనల తర్వాత పిటిషన్లను అనుమతిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించిం

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

(మొదటి తరువాయి)



కలిసి తుమ్మల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. హుస్నాబాద్‌లో రూ.82 కోట్లతో నూతనంగా నిర్మించిన 150 పడకల వైద్యశాల, రూ.11.50 కోట్లతో నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, ఎన్‌బీఎస్‌యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ ల్యాబ్, ప్రసూతి విభాగంను ప్రారంభించారు. అనంతరం రూ.77.20 కోట్లతో కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారిగా (ప్యాకేజీ -2) మార్చేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. హుస్నాబాద్‌లో హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజీ, గౌరవెల్లి ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. ఇక్కడి ప్రజలడిగిన పనులన్నీ మూడేండ్లలో పూర్తి అవుతాయని భరోసా ఇచ్చారు. అధికారం కోల్పోయిన వారు తమను విమర్శిస్తే అర్థం లేదని, వారి లాగా ఆకాశంలో హర్మ్యాలు కట్టి అరచేతిలో స్వర్గం చూపెట్టడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల బాగుకోసం రైతులకు నష్టం చేయడం దారుణమన్నారు. తెలంగాణ లోనే అత్యాధునిక టెక్నాలజీతో ఎక్కువ కెపాసిటీతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఆగస్టు రెండో వారం లోపు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శాతవాహన యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కాలేజీలో ఈ సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం అవుతున్నాయ న్నారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్ల రోడ్డు త్వరలోనే వస్తుందని, అలాగే ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజ్ ప్రాజెక్టులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మెడికల్ కాలేజీతో పాటు 150 పడకల ఆస్పత్రినీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఎంబీబీఎస్ విద్యార్థులు ఇక్కడ పీజీ చదువుకునే విధంగా 50 పీజీ సీట్లు కూడా ప్రకటించారని తెలిపారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించి పనుల పురోగతిపై ఆయిల్ ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ రిఫైనరీ ప్యాకింగ్‌కి టెండర్ పిలిచి పనులు ప్రారంభం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ హేమావతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆయిల్ ఫెడ్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, గ్రంథాలయ చైర్మెన్, మార్కెట్ కమిటీ చైర్మెన్లు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా పర్యటన

(మొదటి తరువాయి)

ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

## దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన పీవీ

(మొదటి తరువాయి)

తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం లోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారనీ, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని తెలిపారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్టు సీఎం తెలియజేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజక వర్గంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని గుర్తుచేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

(మొదటి తరువాయి)



జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఎన్‌సీఆర్ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

# సంపాదకీయం

## ప్రజాస్వామ్య త్రాసులో మోదీ, ఇందిర

ఈ జూన్ తొలినాళ్లలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ తన దైనందిన ట్వీట్‌లలో Emergency@11 అనే హ్యాష్ ట్యాగ్‌ను ఉపయోగించడం ప్రారంభించారు. అధికారంలో ఉన్నవారు వివిధ తప్పులు, పొరపాట్లు, నేరాలకు పాల్పడ్డారని ఆ పోస్ట్‌లలో ఆయన ఆరోపించారు. ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితికి ఈ జూన్ ఆఖరివారంలో యాభై సంవత్సరాలు పూర్తవనున్న సందర్భాన్ని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం తప్పక ఉపయోగించుకుంటుందనే తెలివిడితోనే జైరామ్ రమేశ్ ఆ హ్యాష్ ట్యాగ్‌ను ఉపయోగించారు. తద్వారా, ఇందిర అమలుపరిచిన ఎమర్జెన్సీ రెండేళ్ల కంటే తక్కువ కాలంలోనే ముగిసిందని, మోదీ నిరంకుశాధికార పాలన ఒక దశాబ్దానికి పైగా విస్తరించి, కొనసాగుతోందని రమేశ్ అభిప్రాయపడ్డారు. ఇందిర ప్రధానమంత్రిత్వ కాలంలో నేను యుక్తవయస్కుడినయ్యాను. మోదీ ఏలుబడి రోజుల్లో వృద్ధాప్యంలోకి ప్రవేశించాను. నా వ్యక్తిగత అనుభవాలు, విద్యా విషయిక పరిశోధనల ఆధారంగా ఇందిర, మోదీ పరిపాలనా తీరుతెన్నులను తులనాత్మకంగా విశ్లేషించేందుకు ఈ కాలమ్‌ను ఉద్దేశించాను. రెండు భిన్న భావజాలాల నేపథ్యమున్న ఈ ఇరువురు ప్రధానమంత్రుల పరిపాలనల మధ్య ఐదు పోలికలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. తొలుత ప్రస్తావించవలసిన సామ్యం%–% ఇందిర వలే మోదీ సైతం రాజకీయ అధికారాన్ని తన వ్యక్తిపూజను పెంపొందించడానికి పూర్తి స్థాయిలో వినియోగించారు. పార్టీ, ప్రభుత్వం, రాజ్యం, జాతికి తానే సర్వస్వమని, వాటి మూర్తీభవించిన రూపమే తాను అన్న ప్రచారాన్ని ప్రోత్సహించారు. ఇందుకు పన్నుల రూపేణా ప్రజలు చెల్లించిన సొమ్మును విచ్చలవిడిగా వినియోగించారు. రెండోది%–%ప్రజాస్వామిక పాలనకు కీలకమైన రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని బలహీనపరిచేందుకు ఇందిర వలే మోదీ సైతం దీక్షగా పనిచేశారు. 'నిబద్ధ న్యాయవ్యవస్థ' 'నిబద్ధ ఉద్యోగ స్వామ్యం' గురించి మొట్టమొదట మాట్లాడిన దేశ పాలకురాలు ఇందిర.మోదీ ఆ భావాలను అంగీకరించారుబీ తన సొంత రీతుల్లో అమలుపరిచారు. మోదీ లాంఛనంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించకపోయినప్పటికీ రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్యం పట్ల ఇందిర వలే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. సత్యాలు, వాస్తవాలను వెల్లడించవద్దని పత్రికారంగాన్ని ఇందిర బెదిరించారుబీ అబద్ధాలు చెప్పాలని మీడియాను మోదీ బలవంతపెట్టారు. మూడవది– మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన మంత్రిని 'సమానులలో ప్రథముడు'గా పరిగణిస్తారు. అమెరికా అధ్యక్షుడు వలే మన ప్రధానమంత్రి సర్వాధికారాలు చెలాయించేందుకు ఆస్కారం లేదు. అయితే ఇందిర తన కేబినెట్ సహచరులతో చర్చలు, సంప్రదింపులతో కాకుండా ఏకపక్ష నిర్ణయాలతో పాలన చేశారు. అధికార బాధ్యతల నిర్వహణలో ఆమె కేవలం ఒకే ఒక్క వ్యక్తి సలహాలు తీసుకునేవారు, పాటించేవారు. ఆ ఏకైక వ్యక్తి తొలుత పీఎన్ హక్సర్ కాగా ఆ తరువాత సంజయ్‌గాంధీ. ఇందిర వలే మోదీ సైతం ఒకే ఒక్క వ్యక్తిని సంప్రదిస్తారు, అతడి సలహాలనే తీసుకుంటారు. ఆ ఒకే ఒక్కడు అమిత్ షా. షాను మాత్రమే మోదీ విశ్వసిస్తారు. అమిత్ షా సైతం తన బాస్ వలే అపారదర్శక, నిరంకుశ పాలనాపద్ధతులకు అనుకూలుడు. నాల్గవది– ఇందిర వలే మోదీ సైతం భారతీయ సమాఖ్య పాలనా విధానాన్ని నిస్సారం చేశారు. కాంగ్రేసేతర పార్టీల ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించేందుకు ఇందిర రాజ్యాంగ అధికరణ 356ను విచక్షణారహితంగా ప్రయోగించేవారుబీ పక్షపాత రహితంగా రాజ్యాంగ విధులు నిర్వర్తించాల్సిన గవర్నర్లను బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసేందుకు లేదా విధేయంగా చేసుకునేందుకు మోదీ సర్కార్ ఉపయోగించుకుంటోంది. ఐదవది – తన పాలనను సుస్థిరం చేసుకునేందుకు దేశ ప్రజలలో తీవ్ర జాతీయవాద భావోద్వేగాలను మోదీ రగిలించారు. భారతీయుల ఆకాంక్షలను తాను మాత్రమే నెరవేర్చగలనే భావాన్ని ప్రజల మనస్సుల్లో పాదుకొల్పేందుకు ఇందిర వలే మోదీ కూడా పార్టీని, రాజ్య వ్యవస్థను, మీడియాను పూర్తిగా ఉపయోగించుకున్నారు. శ్రుతిమించిన దేశభక్తిని రెచ్చగొట్టడం ద్వారా తనపై వస్తున్న విమర్శలు దురుద్దేశపూర్వకమైనవని, వాటి వెనుక విదేశీ ప్రభుత్వాల ప్రమేయముందని మోదీ పదే పదే ఆరోపిస్తుంటారు. ఈ విషయంలో ఇందిర మరింత ముందుకు వెళ్లి మహోన్నత దేశభక్తుడు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ను 'పాశ్చాత్య దేశాల ఏజెంట్' అని ఆరోపించారు. ఇందిర నియంతృత్వ పద్ధతులలో పాలించినప్పటికీ రాజ్యాంగం నిర్దేశించిన బహుళత్వ భారత్ భావనను మనసా వాచా కర్మణా సమర్థించారు.దేశ పౌరసత్వాన్ని భాష, మతం, జాతి పరంగా నిర్వచించని విశాల భావన అది. జవహర్‌లాల్ నెహ్రూ నిస్సందేహంగా నియమబద్ధమైన లౌకికవాది. ఆయన సైతం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఒక ముస్లిం నాయకుడు ముఖ్యమంత్రిగా నియమితుడు అయ్యేందుకు దోహదం చేయలేకపోయారు. తండ్రికి భిన్నంగా ఇందిర తన పాలనలో నలుగురు ముస్లిం నేతలను ముఖ్యమంత్రి పదవిలో నియమించారు. ఆపరేషన్ బ్లూస్టార్ అనంతరం సిక్కు మతస్తులు అయిన తన అంగరక్షకులను తొలగించేందుకు ఆమె నిర్ద్వంద్వంగా నిరాకరించారు. ఇందిరకు పూర్తిగా భిన్నమైన పాలకుడు నరేంద్ర మోదీ. మెజారిటీవాదాన్ని మినహాయింపులు లేకుండా విశ్వసించే నాయకుడు. సహచర స్వయం సేవక్‌ల వలే హిందూ రాష్ట్ర నిర్మాణానికి దీక్షాదక్షతలు చూపుతున్న పాలకుడు. ఆయన సంకల్పించిన హిందూ రాష్ట్రంలో దేశ రాజకీయాలు, సాంస్కృతిక విలువలు, పాలనా పద్ధతులు ఎలా ఉండాలో పూర్తిగా మితవాద హిందువులు మాత్రమే నిర్ణయిస్తారు, నిర్దేశిస్తారు. ఈ హిందూ రాష్ట్రంలో ముస్లింలే కాకుండా క్రైస్తవులు సైతం ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉండాల్సిందే. మోదీ 11 సంవత్సరాల పాలన ఆయన నినాదం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' ఎంత కపటమైనదో బయల్పరిచింది. బీజేపీ 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభకు పంపించిన 800 మందికి పైగా ప్రజాప్రతినిధులలో ముస్లిం సభ్యుడు ఒక్కడంటే ఒక్కడు కూడా లేడు! ఇందిర నికార్సయిన లౌకికవాది. మెజారిటేరియన్ మోదీకి పూర్తిగా భిన్నమైన నాయకురాలు. ఇక వారిరువురి మధ్య ఉన్న మరో ప్రధాన వ్యత్యాసం ఆమెకు అపకీర్తిని తెచ్చింది. అత్యవసర పరిస్థితి కాలంలో పార్టీలోను, ప్రభుత్వంలోను సంజయ్‌గాంధీని తనకు వారసుడుగా ప్రకటించారు. 1980లో విమాన ప్రమాదంలో ఆయన దుర్మరణం పాలయ్యారు. ఆ తరువాత ఆమె తన పెద్ద కుమారుడు రాజీవ్‌గాంధీని తనకు వారసుడుగా రాజకీయాలలోకి తీసుకువచ్చారు.

# జాతి నిర్మాణంలో శిఖరసమానుడు

## (నేడు పీవీ నరసింహారావు జయంతి







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఆర్థిక, రాజకీయ, దౌత్య, సామాజిక, బహుభాషా విద్యావేత్తబీ దార్శనికుడు, కార్యదక్షుడు, రాజనీతిజ్ఞుడు, తత్త్వశాస్త్రజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అపర చాణక్యుడుబీ ఆర్థిక సంస్కరణల రూపకర్తగా స్వపక్షం నుంచి, ప్రతిపక్షాల నుంచి, ఖండాంతర ఆర్థిక నిపుణుల నుంచి మన్ననలనందుకున్న వ్యక్తి మాజీ ప్రధానమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు. ఆయన విద్యా సామర్థ్యం, పరిపక్వతయుత సేవలకు గుర్తింపుగా, గత సంవత్సరం దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేసింది కేంద్ర ప్రభుత్వం.ఎన్నికల్లో పోటీ చేయనని, లోక్‌సభ టిక్కెట్టు కూడా వద్దని, మూటా ముల్లె సర్దుకుని సొంత రాష్ట్రానికి పయనమయిన వ్యక్తి. అప్పట్లో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, తప్పనిసరి పరిస్థితుల్లో క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. అనూహ్య రీతిలో ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించి, 1991 నుంచి 1996 దాకా అయిదేళ్లూ కాంగ్రెస్ పార్టీని అధికారంలో నిలపడం భారత రాజకీయాలలో కీలక మలుపు. నెహ్రూ%–%గాంధీ కుటుంబేతరుడుగా, తొలి దాక్షిణాత్యుడిగా, తెలుగువాడిగా, ప్రధాని పీఠాన్ని అందుకుని, ఆ పదవిలో అయిదేళ్లు కొనసాగటం భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. అప్పటికి 70 సంవత్సరాల వయసున్న పీవీ తన రాజకీయ ప్రస్థానంలో హిమాలయాలంత ఎత్తెదిగారు. ఢిల్లీ పీఠాన్ని అధిష్ఠించిన తెలంగాణ బిడ్డ. పీవీ... స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వామీ రామానందతీర్థ శిష్యుడిగా నిజాం వ్యతిరేక పోరాటంలో కూడా అగ్రభాగాన ఉన్నారు.1971 సెప్టెంబర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టిన పీవీ అహర్నిశలూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేశారు. అభివృద్ధికర, ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చారు. 1972 సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల ఎంపికలో యువకులకు, బలహీనవర్గాల వారికి ప్రాధాన్యం ఇచ్చారు. అత్యధిక మెజార్టీ సీట్లను గెల్చుకుని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. చరిత్రాత్మక భూసంస్కరణల బిల్లుకు ఆయన హయాంలోనే శాసనసభ ఆమోదం తెలిపింది. ఆర్థిక అసమానతలు తొలగించడానికి, ఉత్పత్తి పెరుగుదలకు ఉద్దేశించిన ఓ సామాజిక సంస్కరణగా దానిని ఆయన అభివర్ణించారు. ఈ చర్య గిట్టని సొంత పార్టీకి చెందిన ప్రగతిశీల వ్యతిరేక ముఠా ఆయన్ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసే స్థితికి తీసుకొచ్చింది. పీవీ జాతీయ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించారు. ఇందిరాగాంధీ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. ఆ పదవిలో జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ విధానాన్ని, దౌత్యనీతిని, దశదిశలా ప్రచారం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పీవీ చేసిన ఉపన్యాసం పాత రోజులనాటి కృష్ణమీనన్ ఉపన్యాసాన్ని మరిపించింది. కొంతకాలం హోం శాఖను నిర్వహించారు. 1983 అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో స్పానిష్ భాషలో మాట్లాడి క్యూబా అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రోను అబ్బురపరచారు. పంజాబ్ తీవ్రవాదాన్ని విజయవంతంగా అణచివేయడం, ప్రముఖులను కశ్మీరు తీవ్రవాదులు అపహరించినపుడు వారి డిమాండ్లకు లొంగకుండా ఆ ప్రముఖులను విడిపించిన ఘనత కూడా పీవీదే. రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలో రక్షణశాఖ మంత్రిగా, మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేశారు. నూతన విద్యావిధానాన్ని రూపొందించారు. ఆయన హయాంలోనే జాతీయ శిక్షణ విధానాన్ని కూడా రూపొందించారు. అయిదారు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో, శతాబ్దాల అనుభవాన్ని సంపాదించి పలువురికి పంచిపెట్టిన మేధావి. కాకలు తీరిన కాంగ్రెస్ యోధుడు, ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా చిరునవ్వు వీడని ధీశాలి. ఆలోచనల్లో, అమల్లో విజ్ఞాన సర్వస్వం.జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, కవిసామ్రాట్ స్వర్గీయ విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'వేయిపడగలు' తెలుగు పుస్తకాన్ని హిందీలోకి 'సహస్రఫణ్'గా అనువదించారు పీవీ. అది ఆయన తెలుగు, హిందీ భాషల ప్రావీణ్యానికి నిదర్శనం. క్షణమైనా తీరికలేని రాజకీయ కార్యకలాపాలు ఉన్నా, అన్ని భాషలలోని ప్రముఖ రచయితలతో పీవీ క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగించారు. 17 భాషలలో నిష్ణాతుడు కావడంతో పాటు ఆర్థికశాస్త్రం, చట్టం, చరిత్ర, రాజకీయాలు, కళలలో కూడా ఆయనకు ప్రావీణ్యం ఉంది. తెలంగాణ సాయుధపోరాటం ఇతివృత్తం ఆధారంగా పీవీ రాసిన గొల్ల రామవ్వ కథలో... ఒక గొప్ప సాయుధ పోరాటవీరుడిని రామవ్వ ఏ విధంగా కాపాడిందో అద్భుతంగా వర్ణించారు పీవీ. నవభారత నిర్మాతల్లో మొట్టమొదటి 'కంట్రీ ప్లానింగ్'కు శ్రీకారం చుట్టి అమలుచేసిన వ్యక్తి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అయితే, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన పీవీ నరసింహారావు 'గ్లోబల్ ఇండియా' సృష్టించిన వ్యక్తి. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థికవేత్తల, దౌత్య సంబంధాల మహోద్దండ నాయకుల సరసన, పీవీ పేరు సువర్ణాక్షరాలతో లిఖించడం ఖాయం. పీవీ నిరంతర సంస్కరణశీలి.


# సుప్రీంకు తిరుమల కల్తీ లడ్డూపై సిట్ నివేదిక

## -సీల్డ్ కవర్‌లో అందించిన అధికారులు



న్యూఢిల్లీ–ప్రజా స్వేచ్ఛ
తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూకి ఉపయోగించే నెయ్యి కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు సమాచారం. ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటి వరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం. అలాగే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తిరుపతి ప్రసాదం లడ్డూలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలు సర్వత్రా చర్చకు, విమర్శలకు దారితీశాయి. దీంతో ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలోకి వెళ్లింది. విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సిట్‌ను నియమించిన సంగతి తెలిసిందే. అసలు చాలా విషయాలను సుప్రీంకోర్టుకు ఇచ్చిన రిపోర్టులో వెల్లడించి ఉంటారని భావిస్తున్నారు. ఇటీవల తనకు ఓ పోలీసు అధికారి నోటీసులు జారీ చేశారని ఆయన సిట్‌లో భాగం కాదని వైసిపి రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి కోర్టు కెళ్లారు. దీంతో కోర్టు కూడా వైవి సుబ్బారెడ్డికి ఇచ్చిన నోటీసుల్ని రద్దు చేసింది. ఏది ఏమైనా సిట్ రిపోర్టులో ఏముందనేది సుప్రీం కోర్టు విచారణలో తేలనుంది.

# లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు



టెహరాన్ –ప్రజా స్వేచ్ఛ
లెబనాన్ లోని హెజ్బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడింది. శుక్రవారం ఇజ్రాయెల్ వైమానిక దళం లెబనాన్‌లోని పలు పర్వత ప్రాంతాల్లోగల ఉగ్రవాద హెజ్బొల్లా గ్రూప్ భూగర్భ స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు.ఈ దాడుల్లో పలువురు హెజ్బొల్లా నేతలకు సంబంధించిన ముఖ్యమైన ఆయుధ స్థావరాలను సైతం ధ్వంసం చేసినట్లు తెలిపారు. టెల్ అవీవ్ ప్రయోగించిన బంకర్ బస్టర్ బాంబులవల్ల పలు ప్రాంతాల్లోని భవనాలు దెబ్బతినగా.. అనేకమంది పాలస్తీనియన్‌లు గాయాలపాలైనట్లు లెబనాన్ వార్తా సంస్థ వెల్లడించింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోవడంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రాణనష్టానికి సంబంధించిన తక్షణ సమాచారం లేదని అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది నవంబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా దాడులు చేయడంతో.. ప్రతి చర్యగా ఇజ్రాయెల్ ఆర్మీ విరుచుకుపడింది. ఆ సంస్థకు చెందిన పలు స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలోనే అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**పెద్దమందడి.జూన్ --ప్రజా స్వేచ్ఛ**
పెద్దమందడి మండల పరిధిలోని, అమ్మపల్లి గ్రామంలో, అనారోగ్యంతో మృతి చెందిన వడ్డే పెంటమ్మ (60) కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అభయ హస్తం ద్వారా రూ,5000/-, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రూ,5000/-, వడ్డెర సంఘం నుండిరూ, 12.000/- ఆర్థిక సాయం గ్రామ నాయకులు అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిడుగు బందెన్న, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం





**దుబ్బాక --ప్రజా స్వేచ్ఛ**
దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను రెండుసార్లు మోసం చేసిందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసి, చిప్ప చేతికిచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 500 కే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్ సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇల్లు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గూడవల్లి రామలింగేశ్వర ఆలయ దేవస్థానం చైర్మన్ మరియు దుబ్బాక మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆత్మ కమిటీ డైరెక్టర్ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాల్లో క్రైమ్ రివ్యూ మీటింగ్.




**మెదక్ జిల్లా--ప్రజా స్వేచ్ఛ**
జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి.శ్రీనివాస రావు ఐపీఎస్ నెల వారి క్రైమ్ రివ్యూ మీటింగ్ జిల్లాలో జరిగిన ప్రతి కేసు కు సంబంధించిన వివరాలను కులంకుశంగా ప్రతి యస్ ఎచ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. యస్ సి, యస్ టి మరియు గ్రేవ్ మరియు యన్ డి పి యస్ కేసులలో దర్యాప్తు లో ఎలాంటి జాప్యం చేయరాదు అని అధికారులకు ఆదేశించారు.ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాల వల్ల జరిగే నష్టాలే అధికంగా ఉన్నాయని కావున అధికారులు అందరూ కూడా సైబర్ నేరాలు జరగకుండా, మూడనమ్మకాల పైన,గంజాయికి బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు చెప్పటలని మరియు పాఠశాలల్లో విద్యార్థులకు, గ్రామాలలో ప్రజలకు కళాబృందం ద్వారా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.మిస్సింగ్ కేసులపై కూడా ఆరా తీసి పురోగతి సాధించాలని సూచించారు.ఎస్సై మరియు సీఐ స్థాయి వరకు కూడా విజిబుల్ పోలిసింగ్ లో అందరూ కచ్చితంగా పాల్గొనాలని దీనివలన సంఘవిద్రోహ శక్తులను కట్టడి చేస్తూ ప్రజలకు బరోసా కల్పించవచ్చుని అన్నారు.సీసీ కెమెరాల పనితీరు మరియు ఏర్పాటులో సమాజం నుండి సహకారం తీసుకోవాలని, రౌడీ షీటర్ లను సస్పెక్ట్ లను నిరంతరము గమనించాలని, వారిపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని అధికారులను ఆదేశించారు. మైనర్లు మరియు మద్యం తాగి వాహనం నడిపే ప్రతి ఒక్కరిని పట్టుకొని అవసరమైతే లైసెన్స్ క్యాన్సిల్ చేసే విదంగా చర్యలు చెపట్టాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అలాగే తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్ మరియు మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**దుబ్బాక - -ప్రజా స్వేచ్ఛ**
దుబ్బాక మండలం పెద్ద చీకుడు గ్రామంలో బి ఆర్ ఎస్, బిజెపి నుండి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. చికోడు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలకు చెందిన 16 మంది యువకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సర్కు శ్రీనివాస్ రెడ్డి వారి ఆధ్వర్యంలో చేరారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సహాయం చేసే ప్రభుత్వం అని ప్రజలు వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### దోమకొండ ,బిబిపేట్ మండలాల్లో పలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా -ప్రజా స్వేచ్ఛ**
కామారెడ్డి జిల్లా దోమకొండ, బిబిపేట్ మండలాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శుక్రవారం పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఆయన సొంత నిధులతో ప్రజల కోరిక మేరకు పనులు నిర్వహించి పలు ప్రారంభోత్సవాలు చేశారు. దోమకొండ మండలంలోని ముత్యంపేట్, దోమకొండ, సీతారాంపూర్, అంచనూర్ , బిబిపేట్ మండలంలోని ఇస్సానగర్, ఉప్పర్ పల్లి, బిబిపేట్, తుజాలు పూర్, మల్కాపూర్, యాడారం గ్రామాలలో పలు కుల సంఘాల భవనాలు, రేకుల షెడ్లు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,ఆయా కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏడాదిన్నర కాలంలో లక్ష కోట్లు ఖర్చుపెట్టాం

-సంక్షేమంలో రాజీ లేదు: మంత్రులు
-హుస్నాబాద్‌కు పొన్నం, తుమ్మల, కోమటిరెడ్డి, దామోదర..
-నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పరిశీలన






**సిద్దిపేట, -ప్రజా స్వేచ్ఛ**
గత ప్రభుత్వ విధ్వంసాలతో ఏడాదిన్నరగా ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా.. సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా పని చేస్తున్నామని మంత్రులు అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని వారు పునరుద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నర్మెటలో 300 కోట్లతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని ఆగస్టులో సీఎం చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని ప్రకటించారు. మరో మంత్రి దామోదర మాట్లాడుతూ 'సీసాలు, పైసల కోసం ఓట్లు అమ్ముకోవద్దని, మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని' తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ కోసం సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీనే త్యాగం చేశారని, అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కనీసం వార్డుమెంబర్ కూడా లేదని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తనను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఆనాడు నక్సలైట్లకు ఆ తర్వాత కమ్యూనిస్టులకు కేంద్రంగా ఉన్న జిల్లా ఇప్పుడు కాంగ్రెసకు కేరాఫ్ అడ్రసగా మారిందని అన్నారు. మంత్రి పొన్నంతో ఇతర మంత్రులు జరిపిన సరదా సంభాషణతో సభలో నవ్వులు విరబూశాయి. తన నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని పొన్నం మిగతా మంత్రులను పదేపదే చేతులెత్తి దండం పెడుతూ అడిగారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎంగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి హెలికాప్టర్‌నే పేల్చివేస్తానని పొన్నం ప్రభాకర్ వార్నింగ్ ఇచ్చాడని గుర్తు చేశారు. 'నువ్వేదడిగితే అది ఇవ్వడానికి అందరం సిద్ధంగానే ఉన్నామని, నిధుల కోసం అడగడం కాదు.. ఆర్డర్ వేయాలని' నవ్వుతూ చెప్పారు.

## లయన్స్ క్లబ్ నూతన భవనం ప్రారంభం



**జడ్చర్ల, జూన్ --ప్రజా స్వేచ్ఛ**
పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మితమైన నూతన సేవాభవనాన్ని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా ఈ భవనం ఉపయోగపడనుంది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**
"లయన్స్ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం. నూతన భవనంతో సేవా కార్యకలాపాలు మరింత విస్తృతమవుతాయి. అవసరమైన వారు సకాలంలో మద్దతు పొందేలా ఈ వేదిక ఉపయోగపడాలి" అని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# సువార్త శాంతి ర్యాలీ




ప్రజా స్వేచ్ఛ - వలిగొండ (ప్రతినిధి)

వలిగొండ పట్టణ కేంద్రంలో ఫాదర్స్ మండల అధ్యక్షులు పారిశుద్ధరావు ఆధ్వర్యంలో గొంగళి సునీల్ కళాబృందంచే శుక్రవారం వలిగొండ పట్టణ కేంద్రంలోని పురవీధుల గుండా ఆయా ప్రాంతాల నుండి క్రైస్తవులు అంత కలిసి సువార్త శాంతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మానవళికి యేసే నిజమైన రక్షకుడని అని కొనియాడుతూ నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించాలని మాటను గుర్తుచేస్తూ అలా జీవించాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రాదర్స్ వేముల రవీందర్ బిన్నీస్ పాల్ ఆయా ప్రాంతాల క్రైస్తవులు ప్రజలు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి పేదలకు వరం : వాకిటి అనంతరెడ్డి



ప్రజా స్వేచ్ఛ -వలిగొండ ప్రతినిధి

పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అన్నారు మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారునికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ 60 వేల రూపాయల చెక్కును లబ్ధిదారునికి జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి అందజేశారు అనంతరం అరూరు గ్రామంలో బుడ్డ బాలయ్య ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ వేలాదిమంది మేధా మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి బుర్ర శ్రీశైలం దామర అంజయ్య బత్తిని వెంకటేష్ రెడ్బస్ నరేష్ కార్యదర్శి నరేష్ కీసరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు

# జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న సుజిత్ రావు గారు



మెట్ పల్లి -ప్రజా స్వేచ్ఛ

మెట్ పల్లి పట్టణంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మరియు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, మిట్టపల్లి మహేష్, మొగిలి రాజేందర్, కోరే రాజ్ కుమార్, ముద్దం ప్రశాంత్, మజ్జు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజా స్వేచ్ఛ -వనపర్తి.

పెద్దమందడి మండల పరిధిలోని, అమ్మపల్లి గ్రామంలో, అనారోగ్యంతో మృతి చెందిన వడ్డే పెంటమ్మ (60) కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అభయ హస్తం ద్వారా రూ,5000/-, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రూ,5000/-, వడ్డెర సంఘం నుండిరూ, 12.000/- ఆర్థిక సాయం గ్రామ నాయకులు అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిడుగు బండెన్న, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# బీఆర్ఎస్ వల్లే 'బనకచర్ల' గొడవ





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పాలకవీడు, ప్రజా స్వేచ్ఛ

బనకచర్ల ప్రాజెక్టు వివాదానికి బీఆర్ఎస్సే కారణమని భారీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు న్యాయం జరిగేదాకా ఆ ప్రాజెక్టుపై పోరాడతామని తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో రూ.350కోట్లతో చేపడుతున్న జాన్‌పహాడ్ జవహర్, బెట్టెతండా ఎత్తిపోతల పథకాల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు బదులుగా గోదావరిపై దేవాదుల, సీతారామ, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే బనకచర్ల వివాదం ఉండేదికాదన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్లు వృథా చేసిందని, అదే డబ్బును గోదావరిపై ఇతర ప్రాజెక్టులకు ఖర్చు చేస్తే రాష్ట్రం సస్యశామలం అయ్యేదని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల ప్రయోజనాల కోసం కాదని, బీఆర్ఎస్ నేతల కమీషన్ల కోసమని విమర్శించారు. ఆ ప్రాజెక్టు మీద తెచ్చిన అప్పుకు ఏటా వడ్డీల రూపంలో రూ.16వేల కోట్లు కడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులను, తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిని 811 టీఎంసీలు కేటాయిస్తే.. అందులో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అప్పటి నీటి పారుదల మంత్రి హరీశ్ లిఖితపూర్వకంగా కేంద్రానికి తెలియజేశారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో తెలంగాణకు న్యాయం జరిగేదాకా పోరాడతామని అన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ప్రజా స్వేచ్ఛ -ఘట్కేసర్ ప్రతినిధి

ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం సిఐటియు నాయకులు,నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ రాజేష్ ను శుభాకాంక్షలు తెలియజేస్తూ జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది , సిఐటియు నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వతంత్ర పూర్వము పోరాడి సాధించుకున్న లేబర్ కోడ్లను కుదించి ఇప్పుడు నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ఈ బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఒక చట్టం తీసుకొని వచ్చింది దీనికి వ్యతిరేకంగా వచ్చే జూలై 9 వ తారీఖున దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది ఎనిమిది గంటలకు ఉన్న పని దినాలను 12 గంటలకు పొడిగించాలని అని 20 మందిలో ఉన్న కార్మికులు గతంలో యూనియన్లు ఉన్న ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండేది కానీ ఇప్పుడు కొత్త చట్టంలో 50



మందికి తక్కువ కార్మికులు ఉంటే యూనియన్ ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చేసింది ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చట్టం చెబుతుంటే ఈ బీజేపీ ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయలేక పోతుంది మున్సిపాలిటీలలో కార్మికులు అనేక సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇప్పటికీ మున్సిపాలిటీ నిబంధన ప్రకారంగా కొత్తగా మున్సిపాలిటీలో విలీనమైన గ్రామపంచాయతీలో పనిచేసిన కార్మికులకు మున్సిపాలిటీ కనీస వేతనం అమలు కావడం లేదు పై అధికారులకు మొర పెట్టుకున్న రేపు మాపు అని చెబుతున్నారు తప్ప అది ఆచరణలోకి రావడం లేదు పార్టీలు మారిన పాలకులు మారిన మా నుదుటి రాతలు మారటం లేదు అని మున్సిపల్ కార్మికుల ఆవేదన చెందుతున్నారు అని అన్నారు గతంలో గ్రామ పంచాయతీలో పనిచేసినటువంటి కార్మికులకు వెంటనే మున్సిపాలిటీ జీతాలు ఇవ్వాలని ఈ జీతాలు కూడా ప్రతి నెల 5వ తారీఖు లోపు కార్మికుల ఖాతాలో జమ చేయాలి అని డిమాండ్ చేశారు సోదరీ సోదరులారా జులై 9న జరగబోయే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు మున్సిపాలిటీ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు క్యాబ్ డ్రైవర్లు డీసీఎం ఆటో డ్రైవర్లు కంపెనీలలో పని చేసే కార్మికులు రోజువారి కూలీలు ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని ఈ కేంద్రంలో పరిపాలిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వాన్ని దానికి మద్దతు ఇస్తున్న మిత్రపక్ష పార్టీలను ఎండగట్టి మన హక్కులను మనం సాధించుకోవాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని వారు కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ కార్యదర్శి కడమంచి యాదగిరి మున్సిపల్ యూనియన్ నాయకులు దానయ్య ఆంజనేయులు శారద లక్ష్మి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# అతి త్వరలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పనులకు శంకుస్థాపన..

-నూతన పాంట్ల ఏర్పాటుతో చెరువులకు మహార్దశ..
-తుది దశలో భూమి కేటాయింపులు..
-సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా స్వేచ్ఛ- పటాన్ చేరు ప్రతినిధి

పటాన్చెరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు కోసం భూమి కేటాయింపులు 90% పూర్తయ్యాయని.. అతి త్వరలో ప్లాంట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శుక్రవారం సాయంత్రం పటాన్చెరువు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి ఎస్టిపి విభాగం అధికారులు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నూతన ఎస్టిపి ప్లాంట్లకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూ కేటాయింపులు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తిమ్మక్క చెరువు, మేళ్ల చెరువు, ఉసికే బావి, ఇక్రిసాట్, గండిగూడెం, బచ్చు గూడెం, అమీన్పూర్ పరిధిలోని



చెరువుల సమీపంలో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అమీన్పూర్ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎస్టిపి కోసం ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా స్థల కేటాయింపులు చేయబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 25 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం, 40% సంభందిత కాంట్రాక్టర్ కు బి ఓ టి పద్ధతిలో నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెరువులు, కాలువలను మురుగు నీరు, కాలుష్యం బారి నుండి సంరక్షించుకోవడంలో ప్లాంట్ల ఏర్పాటు కీలక పాత్ర పోషించనుందని తెలిపారు

ఈ సమావేశంలో జలమండలి ఎస్టిపి విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ పద్మజ, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, తహసీల్దారులు,. మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## బిజినెస్

# బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




భారతదేశంలో (జూన్ 27న) బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. గత నాలుగు రోజులుగా తగ్గిన ధరలకు బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం జూన్ 27న బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. దీంతో విజయవాడ, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 98,940గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 90,690గా కలదు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 99,090 స్థాయికి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 90,840 స్థాయికి చేరింది.నాలుగు రోజుల్లోనే.. అయితే జూన్ 23 నుంచి 26 వరకు 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.1800 తగ్గింది. జూన్ రెండో వారంలో ఆల్ టైం గరిష్టానికి చేరుకున్న పుత్తడి ధరలు, క్రమంగా తగ్గుతూ వచ్చాయి. జూన్ 14న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరలు రూ. 1,01,680 అధిక స్థాయికి చేరుకున్నాయి. 22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 93,200కి చేరింది. ఇక జూన్ 15 నుంచి జూన్ 26 వరకు జరిగిన మార్పుల తర్వాత బంగారం ధరలు రెండు శాతం పడిపోయాయి. ఇది బంగారం పెట్టుబడిదారులకు కొంత ఊరట కలిగిస్తుంది. అయితే ధరలు ఇంకా తగ్గాలని ప్రజలు భావిస్తుండగా, పలువురు వ్యాపారులు మాత్రం పెరగాలని కోరుకుంటున్నారు.

**వెండి రేట్లు ఇలా..**

ఇదే సమయంలో వెండి ధరల్లో కూడా మార్పు లేదు. ఈరోజు ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.107,900గా ఉండగా, హైదరాబాద్, విజయవాడలో రూ.117,900 స్థాయిలో ఉంది. మరోవైపు బులియన్ మార్కెట్లో కూడా పసిడి ధరలు రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులతోపాటు దేశీయ నిర్ణయాలు కూడా వీటి ధరలపై ప్రభావితం చూపించాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో మళ్లీ పసిడి ధరలు పెరుగుతాయని పలువురు చెబుతుండగా, మరికొంత మంది నిపుణులు మాత్రం తగ్గుతాయని అంటున్నారు.

# వరుసగా నాలుగో రోజూ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ కొనుగోళ్లు కొనసాగుతాయన్న అంచనాలతో సూచీల్లో లాభాల జోరు కొనసాగింది. ఐసీఐసీఐ బ్యాంక్ , రిలయన్స్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ మళ్లీ 84 వేల మార్కు దాటింది. నిఫ్టీ 25,600కు ఎగువన ముగిసింది.బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఉదయం 83,774.45 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఆరంభంలో స్వల్ప ఒడిదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. తర్వాత లాభాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 84,089.35 వద్ద గరిష్ఠాన్ని తాకి చివరికి 303 పాయింట్ల లాభంతో 84,058.90 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 88.80 పాయింట్ల లాభంతో 25,637.80 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 68.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా బంగారం ఔన్స్ 3,300 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

# మెర్సిడజ్ బెంజ్ నుంచి ఎఎంజి జిటి 63


### ధర రూ.3 కోట్లు

**న్యూఢిల్లీ**

లగ్జరీ కార్ల తయారీ కంపెనీ మెర్సిడజ్ బెంజ్ కొత్తగా ఎఎంజి జిటి 63, జిటి 63 ప్రోను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. వీటి ప్రారంభ ధరలను రూ.3 కోట్లుగా నిర్ణయించింది. ఎవరైతే వేగం, స్టైల్, పనితీరును ప్రేమిస్తారో వారి కోసం ఈ మోడళ్లను ఆవిష్కరించామని మెర్సిడజ్ బెంజ్ ఇండియా ఎండి, సిఇఒ సంతోష్ అయ్యర్ పేర్కొన్నారు. కేవలం 3.2 సెకన్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని పుంజుకుంటుందని.. గంటకు 315 కిలోమీటర్లు ప్రయాణించగల సామర్థ్యం వీటి సొంతమన్నారు.



# కూతురు కంటే దేశమే ముఖ్యం.. రాహుల్ నువ్వు సూపర్.!




జట్టు అవసరాన్ని బట్టి ఏ స్థానంలోనైనా ఆడగల క్రికెటర్ కేఎల్ రాహుల్. ఓపెనింగ్, ఐదో స్థానంలో.. ఇలా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎక్కడ ఆడమన్నా ఓకే అంటూ క్రీజులో అడుగుపెడతాడీ క్లాస్ బ్యాటర్. ఆ ప్రత్యేకత అతడికి 'ట్రబుల్ షూటర్' అనే పేరు తీసుకొచ్చింది. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఓపెనర్‌గా జట్టుకు శుభారంభాలు ఇస్తున్న రాహుల్.. తన నెలల బిడ్డను ఎంతో మిస్ అవుతున్నాడు. ఈ ఏడాది మార్చిలో తండ్రైన అతడు.. కూతురును ముద్దు చేయాల్సింది పోయి దేశం కోసం ఆడాల్సిందే అంటూ స్క్వాడ్ కంటే ముందుగానే ఇంగ్లండ్ విమానం ఎక్కాడు.బాలీవుడ్ నటి అథియా శెట్టిని పెళ్లి చేసుకున్న రాహుల్ మార్చిలో తండ్రిగా ప్రమోట్ అయ్యాడు. అథియా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తమ గారాలపట్టికి 'దేవుడిచ్చిన బహుమతి' అనే అర్థం వచ్చేలా 'ఇవారహ్ విపుల్ రాహుల్' అని నామకరణం చేసిందీ జంట. దాంతో, ఐపీఎల్ ముగియగానే కూతురితోతో గడిపాలనుకున్నాడు రాహుల్. కానీ, రోహిత్, కోహ్లీల వీడ్కోలుతో ఇంగ్లండ్ పర్యటనకు రాహుల్ లాంటి మ్యాచ్ విన్నర్ అవసరం ఏర్పడింది. దాంతో.. ఇంగ్లండ్ పర్యటనకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లాలనుకున్నాడీ సొగసరి బ్యాటర్. అయితే.. ఈ టూర్‌కు ముందు రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ హేమంగ్ బదాని తో మాట్లాడాడు.'ఈమధ్యే తండ్రివి అయ్యావు. కూతురితో ఆడుకోవాలని లేదా? అని బదాని రాహుల్‌ను అడిగాడు. అందుకు అతడు 'లేదు హేమంగ్ భాయ్. నాకు కుటుంబం కంటే దేశమే ముఖ్యం. ప్రస్తుతం ఈ జట్టుకు నా సేవలు ఎంతో అవసరం. అందుకే.. నేను ముందుగానే ఇంగ్లండ్ వెళ్లాలని అనుకుంటున్నా. తొలి టెస్టుకు ముందే అనధికారిక టెస్టులు ఆడాలని ఉంది' అని చెప్పాడు. అతడి మాటలు విని షాకయ్యాను. కానీ, రాహుల్ చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం అని బదాని వెల్లడించాడు. మామూలుగా అయితే.. అతడు స్క్వాడ్‌తో కలిసి తొలి టెస్టుకు ముందు ఇంగ్లండ్ వెళ్లితే సరిపోయేది. కానీ, తనపై ఆధారపడిన జట్టును ఆదుకోవాలంటే గొప్పగా రాణించాలని రాహుల్ అనుకున్నాడు. అందుకే ముందుగా వెళ్లి.. అక్కడి వాతావరణానికి అలవాటు పడాలని భావించాడు. అందుకని రెండు నెలల వయసున్న తన వారసుడిని కూడా మిస్ అయ్యేందుకు సిద్ధమయ్యాడీ. ఫ్యామిలీ కంటే దేశమే ముఖ్యమనుకునే రాహుల్ లాంటి క్రికెటర్‌ను తాను చూడలేదని అంటున్నాడు ఢిల్లీ కోచ్ బదాని.

# ప్రాక్టీస్.. ప్రాక్టీస్. నెట్స్‌లో చెమటోడ్చిన టీమ్ఇండియా

**బర్మింగ్‌హామ్**

ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్ కోసం టీమ్ఇండియా జోరుగా ప్రాక్టీస్ చేస్తున్నది. వచ్చే నెల 2 నుంచి మొదలయ్యే రెండో టెస్టులో ఎలాగైనా ఇంగ్లండ్‌కు దీటైన పోటీనివ్వాలన్న పట్టుదలతో భారత్ అందుకు తగ్గట్లు సిద్ధమవుతున్నది. తొలి టెస్టును చేజేతులా వదిలిపెట్టుకుని సిరీస్‌లో 0–1తో వెనుకంజలో ఉన్న టీమ్ఇండియా సిరీస్‌లో ముందంజ వేయాలని చూస్తున్నది.రెండో టెస్టుకు వేదికైన బర్మింగ్‌హామ్‌లో శుక్రవారం క్రికెటర్లు నెట్ ప్రాక్టీస్‌లో బిజీగా గడిపారు. తొలి మ్యాచ్ ఓడిపోయిన ప్రభావం ఏమాత్రం కనిపించకుండా ఒకరికొకరు మద్దతు తెలుపుకుంటూ లోపాలపై దృష్టి సారించారు. నాయక ద్వయం శుభ్‌మన్‌గిల్, రిషబ్ పంత్‌కు త్రోడౌన్ స్పెషలిస్టులు బంతులు విసిరారు. తొలి టెస్టులో రెండు సెంచరీలతో మంచి ఫామ్‌మీదున్న పంత్ అదే జోరు కొనసాగించాలని చూస్తున్నాడు. వైవిధ్యమైన షాట్లతో ప్రత్యర్థి బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారిన పంత్ తనదైన రోజున ఎంతటి బౌలర్‌నైనా తుత్తునియలు చేయడంలో ముందుంటాడు. మరోవైపు తొలి టెస్టులో ఘోరంగా విఫలమైన నేపథ్యంలో లోయార్డర్‌లో వచ్చే సిరాజ్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. స్టార్ బౌలర్ బుమ్రా ..సహచరులతో కనిపించినా బౌలింగ్ ప్రాక్టీస్ చేయలేదు. రెండో టెస్టులో అతను ఆడుతాడా లేదా అన్నదానిపై ఒకింత సందిగ్ధత కొనసాగుతున్నది. ఒకవేళ రెండో టెస్టుకు బుమ్రాకు విశ్రాంతినిస్తే అతని స్థానంలో అర్ష్‌దీప్‌సింగ్ అరంగేట్రం చేసే అవకాశముంది. ఈ క్రమంలో అర్ష్‌దీప్‌సింగ్, ఆకాశ్‌దీప్‌నకు కోచ్ గంభీర్ సూచనలు ఇస్తూ కనిపించాడు.



## స్పోర్ట్స్

# వెస్టిండీస్ క్రికెటర్‌పై లైంగిక దాడి ఆరోపణలు..

### బాధితుల్లో 11 మంది మహిళలు !



గయానా

వెస్టిండీస్ కు చెందిన ఓ క్రికెటర్‌పై లైంగిక దాడి ఆరోపణలు వచ్చాయి. ఓ యువతిని అతను లైంగికంగా వేధించినట్లు గయానాలో ఫిర్యాదు నమోదు అయ్యింది. అయితే ఆ క్రికెటర్ మరో 11 మంది మహిళలను కూడా లైంగికంగా వేధించినట్లు తెలుస్తోంది. ఆ క్రికెటర్ ఎవరన్నది వెల్లడించలేదు. అతను గయానాకు చెందినట్లు అంచనా వేస్తున్నారు. మైదానంలో ఓ రాక్షసుడు తిరుగుతున్నాడని గయానాకు చెందిన వార్తా సంస్థ ఓ కథనాన్ని రాసింది. ప్రస్తుతం అతను వెస్టిండీస్ జాతీయ జట్టులో ఆడుతున్నట్లు కూడా వెల్లడించారు. లైంగిక వేధింపులు, దాడులు, అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు ఉన్నా.. ఆ క్రికెటర్‌పై మాత్రం ఇప్పటి వరకు ఎటువంటి కేసు నమోదు కాలేదు.వెస్టిండీస్ క్రికెట్ బోర్డు కూడా దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఆ ప్లేయర్ వివరాలు బయటకు రాకుండా ఉండేందుకు క్రికెట్ బోర్డు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం విండీస్ జట్టులో అతనో కీలక ప్లేయర్ అని తెలిసింది. ఈ విషయం తమకు పూర్తిగా తెలియదని, కామెంట్ చేసే స్థితిలో లేమని విండీస్ బోర్డు ప్రెసిడెంట్ కిషోర్ షాలో తెలిపారు. 2024 జనవరిలో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో ఆ క్రికెటర్ ఆడినట్లు ఓ లాయర్ తెలిపారు. ఆస్ట్రేలియాపై విజయం సాధించి స్వదేశానికి తిరిగి వచ్చిన సమయంలో అతనికి హీరో వెల్కమ్ ఇచ్చినట్లు కూడా చెప్పారు.

# నిధి అగర్వాల్ వింత అలవాటు..

## రాత్రిళ్లు అవి చూడాల్సిందేనట..!



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే టాలీవుడ్ హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలకు సంబంధించిన అప్డేట్స్‌తో పాటు, తన గ్లామరస్ ఫోటోషూట్స్‌తో తరచూ నెట్టింట్లో హల్‌చల్ చేస్తూ ఉంటుంది. అంతేకాక, అభిమానులతో చిట్‌చాట్ చేసి ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేయడంలోనూ నిధి ముందుంటుంది. తాజాగా, ప్రతి రోజు రాత్రి తానే చేసే ఒక ఆసక్తికర విషయాన్ని అభిమానులతో పంచుకుంది. రాత్రి సమయంలో నాకు ఒక మర్డర్ మిస్టరీ సినిమా లేదా వెబ్ సిరీస్ చూడడం అలవాటుగా మారింది. కానీ ఇప్పుడు కొత్త కంటెంట్ దొరకడం లేదు. దయచేసి నాకు మంచి మర్డర్ మిస్టరీలు సజెస్ట్ చేయండి. ఏ భాష అయినా సరే! అని నిధి తన ట్వీట్ ద్వారా ఫ్యాన్స్‌ను కోరింది.నిధి ట్వీట్ కు నెటిజన్ల నుంచి ఆశించినంత రెస్పాన్స్ వచ్చిందనే చెప్పాలి. కానీ చాలా మంది కాస్త సెటైరిక్ మూడ్‌లోనే ఆమెకి రిప్లై ఇచ్చారు. రాధే శ్యామ్, బ్రహ్మోత్సవం,ఆచార్య , అజ్ఞాతవాసి సినిమాలు మర్డర్ మిస్టరీలే అంటూ కామెంట్ చేశారు. ఇక "హరి హర వీరమల్లు" సినిమా ఇప్పటివరకు విడుదల కాకపోవడం కూడా మర్డర్ మిస్టరీ అయిపోయిందని ఓ అభిమాని ఫన్నీగా స్పందించాడు. మరికొందరు "ఆదిపురుష్", "ఫ్యామిలీ స్టార్", "శక్తి", "స్పైడర్", "వరుడు", "భోళా శంకర్" వంటి సినిమాల పేర్లను మర్డర్ మిస్టరీలు అంటూ సజెస్ట్ చేశారు. ఇక మేఘాలయ హనీమూన్ కేసు, తేజేశ్వర్ మర్డర్ కేసులాంటివి అసలైన మర్డర్ మిస్టరీలని, వాటి గురించి తెలుసుకోమంటూ కొందరు సలహాల ఇచ్చారు. ఇస్మార్ట్ శంకర్ చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న నిధి అగర్వాల్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరి హర వీరమల్లు చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. అలానే రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ సినిమాల్లో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్నాయి.హరి హర వీరమల్లు సినిమా జూలై 24, 2025న విడుదలకు సిద్ధమవుతుండగా, ది రాజా సాబ్ మూవీ డిసెంబర్ 5, 2025న థియేటర్లలోకి రానుంది. ఈ రెండు సినిమాల తర్వాత తన కెరీర్ మరో మలుపు తిరుగుతుందన్న ఆశాభావం నిధిలో కనిపిస్తోంది.



## ఏడాది పూర్తి చేసుకున్న ప్రభాస్ 'కల్కి'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 AD సినిమా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. గత ఏడాది 2024 జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై నాగ్ అశ్విన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ప్రభాస్‌తో పాటు దీపికా పదుకొనే, దిశా పటానీ, కమల్ హాసన్, విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం దాదాపు రూ.1200 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అత్యధిక కలెక్షన్‌లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అయితే ఈ సినిమా నేటికి ఏడాది పూర్తి చేసుకోవడంతో సోషల్ మీడియాలో వన్ ఇయర్ ఫర్ కల్కి అంటూ ట్రెండింగ్ మొదలైంది. ప్రభాస్‌తో కల్కి పార్ట్ 2 ఎప్పుడు వస్తుందా అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.






## వైల్డ్ అవతార్‌లోరష్మిక..

### ఈ సారి యోధురిలాగా అదరగొట్టనుందా?

నేషనల్ క్రష్ రష్మిక తన కెరీర్‌లో దూసుకుపోతుంది. పుష్ప 2, ఛావా, సికందర్ సినిమాల్లో తన ప్రతిభను చాటిన ఈ ముద్దుగుమ్మ ఇటీవల కుబేరాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఇక ఇప్పుడు మరో విభిన్నమైన పాత్రతో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమైంది. ఈ రోజు రష్మిక తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు "మైసా" అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ చిత్రానికి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది.తాజాగా విడుదలైన పోస్టర్‌లో రష్మిక చాలా వైల్డ్‌గా కనిపిస్తుంది. పోస్టర్ చూస్తుంటే రష్మిక పోషిస్తున్న పాత్ర పూర్తి భిన్నంగా ఉండబోతుందని అర్ధమవుతుంది. టైటిల్ పోస్టర్‌లో ఆమె శక్తివంతమైన వారియర్ రూపంలో కనిపించి అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. ఇందులో ఆమె పాత్ర గురించి నిర్మాతలు ఇచ్చిన హింట్ మరింత క్యూరియాసిటీ పెంచింది. ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి అని చెప్పుకురాగా ఈ చిత్రంలో రష్మిక యోధురాలిగా కనిపించనుందని తెలుస్తుంది. ఒక యాక్షన్ డ్రామాగా మూవీని రూపొందిస్తున్నట్టు సమాచారం.. రష్మిక ఇప్పటివరకు కనిపించిన పాత్రల కంటే పూర్తిగా భిన్నమైన షేడ్‌లో ఇందులో కనిపించనుందని అర్ధమవుతోంది. ఎమోషన్, పవర్, యాక్షన్ మేళవించిన పాత్రను రష్మిక పోషించబోతున్నట్లు ఫస్ట్ గ్లింప్స్ ద్వారా స్పష్టం అవుతుంది.ముక్కు పుడక, ట్రెడిషనల్ శారీతో పాటు రక్తంతో కూడిన ముఖం ఆమె పవర్ ఫుల్‌గా కనిపించారు ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రష్మిక స్పందిసూ "నేను ఎప్పుడూ కొత్తదనం, వైవిధ్యం కోరుకుంటాను. అందుకే అలాంటి కథలకే ప్రాధాన్యత ఇస్తాను. 'మైసా' అలాంటి చిత్రమే. ఇది నేను ఇంతకు ముందెన్నడూ చేయని పాత్ర,ఇది నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే అని తెలియజేసింది.

## కన్నప్ప సినిమా హీరోయిన్ బ్యాక్ గ్రౌండ్ ఇదే..

మంచు విష్ణు కన్నప్ప సినిమాలో కథానాయికగా తమిళ్ బ్యూటీ ప్రీతి ముకుందన్ నటించింది. ఇది ఆమెకు రెండో తెలుగు సినిమా. గతంలో ప్రీతి ముకుందన్ శ్రీ విష్ణు నటించిన ఓం భీమ్ బుష్ సినిమాలో నటించింది.తమిళనాడులోని తిరుచిరాపల్లికి చెందిన ప్రీతి ముకుందన్ చిన్నప్పుడే భరతనాట్యం నేర్చుకుంది. హిప్‌హాప్ నృత్యంలోనూ ప్రావీణ్యం సొంతం చేసుకుంది. ఇక చదువు విషయానికి వస్తే బీటెక్ పూర్తి చేసింది.కాలేజీ రోజుల్లో మోడలింగ్ చేసింది ప్రీతి. ఈ క్రమంలోనే పలు వాణిజ్య ప్రకటనల్లోనూ నటించింది. ఇక సినిమాల్లోకి రాక ముందు కొన్ని ఆల్బమ్ సాంగ్స్, మ్యూజిక్ వీడియోల్లోనూ నటించి మెప్పించింది ప్రీతి ముకుందన్.ప్రీతి నటించిన మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2'. యూట్యూబ్‌లో ఈ ఆల్బమ్‌కు దాదాపు 6 మిలియన్స్‌కు పైగా వ్యూస్ వచ్చాయి. ఇక ఓం భీమ్ బుష్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైందీ అందాల తార. ఈ మూవీలో ఆమె జలజ అనే పాత్రలో ఆకట్టుకుంది ప్రీతి.ఓం భీమ్ బుష్' తర్వాత ప్రీతి చేసిన మ్యూజిక్ వీడియో 'ఆశ కూడ' ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. అలాగే బాలీవుడ్ ప్రముఖ ర్యాపర్ బాద్షా 'మోర్నీ' మ్యూజిక్ వీడియోలోనూ సందడి చేసిందీ అందాల తార.ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి తెలుగు ఆడియెన్స్ ను పలకరించేందుకు రెడీ అయ్యింది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.





Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492